ఉమ్మడి మెదక్ జిల్లా ఖోఖో జూనియర్స్ ఎంపిక

నర్సాపూర్, అక్టోబర్ 17: నర్సాపూర్‌లోని తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాలలో ఉమ్మడి మెదక్ జిల్లా ఖోఖో జూనియర్స్ ఎంపిక ఈ నెల 20న జరుగుతుందని జిల్లా అడ్‌హక్ కన్వీనర్ మహేందర్‌రావు తెలిపారు. ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వ జూనియర్ బాలురా కళాశాలలో 43వ జూనియర్ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు సభ్యులు పోచయ్య, నాగరాజు పేర్కొన్నారు. క్రీడాకారులు 18 ఏండ్ల లోపు వారు అర్హులన్నారు. వివరాలకు 9866546563, 9440699225ను సంప్రదించాలని సూచించారు.

కస్తూర్బాలో స్వీపర్ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవాలి

చేగుంట, అక్టోబర్17: చేగుంట కస్తూర్బా పాఠశాలలో స్వీపర్ ఉద్యోగం కోసం మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ శ్రీవాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల మహిళా అభ్యర్థులు ఈ నెల 21వ తేదీ వరకు చేగుంట కస్తూర్బా పాఠశాల స్వీపర్ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

అర్చరీ అభివృద్ధికి కృషి

రామాయంపేట, అక్టోబర్ 17: అర్చరీ అభివృద్ధికి కృషి చేస్తానని యువ జ్యోతి క్లబ్ నిర్వాహకుడు బొంతల సత్యనారాయణ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో యువజ్యోతి క్లబ్ ఆధ్వర్యంలో అర్చరీ ఉచిత శిక్షణను ప్రారంభించారు. రామాయంపేట వాసులే కాకుండా పరిసర గ్రామాల యువకులు, విద్యార్థులు ఉదయం 6 గంటలకు కళాశాలలో జరిగే ఉచిత శిక్షణకు హాజరు కావచ్చన్నారు. పట్టణంలోని రెడ్డి కాలనీ, స్వామి వివేకానంద ఆవాసంలో కూడా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

ముగిసిన క్రికెట్ టోర్నీ

చిన్నశంకరంపేట, అక్టోబర్ 17: మండలంలోని శాలిపేటలో ఉప్పతి గణేశ్ స్మారక జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీని ప్రారంభించారు. మొత్తం 22జట్లు తలపడగా చిట్టోజిపల్లి, శాలిపేట గ్రామాలు ఫైనల్‌కు చేరుకున్నాయి. గురువారం ఫైనల్‌లో గెలిచిన శాలిపేట జట్టుకు రూ.10వేల నగదు, రన్నర్‌గా నిలిచిన చిట్టోజిపల్లి జట్టుకు రూ.5వేల నగదును అందజేశారు. నిర్వాహకులు వేణు, గురు, రవి, పోచయ్య పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

వెల్దుర్తి, అక్టోబర్ 17: తాళం వేసిన ఇంట్లో దొంగలు చొరబడి బంగారం, నగదు ఎత్తుకెళ్లిన ఘటన వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలోని బస్వాపూర్ గ్రామంలో జరిగింది. ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం.. అంజయ్య ఈ నెల 15న ఇంటికి తాళం వేసి బంధువుల వద్దకు వెళ్లాడు. తాళం వేసి ఉన్న ఇంటిని గమనించిన దొంగలు బుధవారం రాత్రి చొరబడి బీరువాను ధ్వంసం చేసి అందులోని 11 గ్రాముల బంగారు నగలు, 5 గ్రాముల వెండి, రూ.40 వేల నగదు ఎత్తుకెళ్లారు. గురువారం ఉదయం ఇంటికి వచ్చిన అంజయ్య తాళాలు పగుల గొట్టి ఉండడాన్ని గమనించి ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తెరిచి ఉంది. దీంతో పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, క్లూస్ టీంతో ఆధారాలను సేకరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బీమా చెక్కు అందజేత

చిలిపిచెడ్,అక్టోబర్ 17: మండలంలోని చిట్కుల్ ఏపీజీవీ బ్యాంకు పరిధికి కౌడిపల్లి మండలం కుకుట్లపల్లి గ్రామానికి చెందిన చింతల లక్ష్మయ్య ఇన్సూరెన్స్ చేసుకొని గతేడాది ప్రమాదవశాత్తు మరణించాడు. దీంతో అతని భార్య చింతల భూమమ్మకు రూ.20లక్షల బీమా చెక్కును చిట్కుల్ ఏపీవీబీ బ్యాంకు మేనేజర్ చాంపాలాల్ అందజేశారు. బ్యాంకుల్లో 18 నుంచి 75 సంవత్సరాల వయస్సు వారికి వివిధ రకాలైన ఇన్సూరెన్స్ సదుపాయాలు బ్యాంకు నందు కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిబ్బంది సంగమేశ్వర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

పాపన్నపేట, అక్టోబర్17: పాపన్నపేట ఉన్నత పాఠశాలలో 300 మంది విద్యార్థులకు గురువారం కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 12 మందికి కంటి లోపం ఉన్నట్లు గుర్తించి, వీరికి అద్దాలు అందిస్తామని వైద్యులు శ్యామ్ రావు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం మహేశ్వర్, ఉపాధ్యాయులు వెంటేశం, ప్రవీణ్, వేణుగోపాల్‌రెడ్డి, కృష్ణకాంత్, పద్మ, రజిత ఉన్నారు.

ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు తప్పనిసరి

చిలిపిచెడ్, అక్టోబర్ 17: ప్రతి గ్రామంలో ఇందిరమ్మ కమిటీ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఎంపీడీవో ఆనంద్ తెలిపారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీ బాధ్యత గ్రామ కార్యదర్శిదే అన్నారు. నర్సరీలు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో కార్యదర్శులు తిరుపతి, నాగరాజు, జితేందర్, ఆనంద్, కృష్ణ, హన్మంత్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

చేగుంట మండలం మక్కరాజిపేటలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

చేగుంట మండలం చందాయిపేటలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

అల్లాదుర్గం: రాంపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ మల్లయ్య

- ధాన్యాన్ని దళారులకు విక్రయించవద్దు
- తక్షణమే రోడ్ల మరమ్మతులు చేపట్టాలి
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

చేగుంట, అక్టోబర్ 17: కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి కోరారు. చేగుంట మండలంలోని వడియారం, మక్కరాజిపేట, చందాయిపేట తదితర గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు, అధికారులతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతో నాయకులు కోమండ్ల నారాయణరెడ్డి, ముదాం శ్రీనివాస్, రంగయ్యగారి రాజిరెడ్డి, సుభాష్‌రెడ్డి, మంచికట్ల శ్రీనివాస్, తహసీల్దార్ నారాయణ, ఆర్ఐ నర్సింగ్ యాదవ్, ఐకేపీ ఏపీఎం లక్ష్మీనర్సమ్మ, సీసీలు రామస్వామి, స్వామి, అంజ్యా నాయక్, కుమ్మరి శ్రీనివాస్, బండి విశ్వేశ్వర్, సంతోష్‌కుమార్, శ్రీకాంత్ తదితరులున్నారు.

వాహన దారుల ఇబ్బందులు మీకు పట్టవా?

వాహనదారుల ఇబ్బందులు పట్టవా అని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆర్‌అండ్‌బీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చేగుంటలోని మక్కరాజిపేట బైపాస్ రోడ్డును గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రహదారి నుంచి నిత్యం వందలాది భారీ వాహనాలు వెళ్తుండడంతో సాధారణ ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెద్ద గుంతలు ఏర్పడినా ఎందుకు మరమ్మతులు చేయలేదన్నారు. రోడ్డు పక్కన విద్యుత్ స్తంభాలు తొలిగించాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట నాయకులు కోమండ్ల నారాయణరెడ్డి, ముదాం శ్రీనివాస్, రంగయ్యగారి రాజిరెడ్డి, సుభాష్‌రెడ్డి, మంచికట్ల శ్రీనివాస్, జీఎఆర్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్, ఆర్‌అండ్‌బీ డీఈఈ దుబ్బాక వెంకటేశ్, జీఎఆర్ ప్రాజెక్టు మేనేజర్ వెంకటరమణ, మెదక్ ఆర్‌అండ్‌బీ సర్దార్‌సింగ్ ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చేగుంట మండలంలో పలువురు బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి గురువారం అందజేశారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సుమారు లక్షా 15వేల రూపాయల చెక్కులు అందజేశారు.

వీరాంజనేయ ఆలయ వార్షికోత్సవలో ఎమ్మెల్యే

చేగుంట మండలం చందాయిపేటలోని వీరాంజనేయ ఆలయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే పూజలు చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆలయ కమిటీ, భక్తులు పబ్బ నగేశ్, శ్రీనివాస్, సిరిసిల్ల పూర్ణయ్య, నాగరాజు, ఆంజనేయులు, శోభన్, ప్రదీప్ తదితరులున్నారు.

రహదారి నిబంధనలు పాటించాలి

పెద్దశంకరంపేట,అక్టోబర్17: జాతీయ రహదారి నిబంధనలు ప్రతిఒక్కరూ పాటించాలని ఎస్సై శంకర్ అన్నారు. పెద్దశంకరంపేటలో కేఎన్ఆర్ ప్రాజెక్ట్ క్యూబ్ హైవేస్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. జాతీయ రహదారిపై ప్రయాణించే వారు హెల్మెట్ ధరించాలన్నారు. కార్యక్రమంలో ఐఎంఎస్ ప్రాజెక్ట్ మేనేజర్ ఖాజీ మైనోద్దీన్, ఎఎస్సై సునీత ఉన్నారు.

రేగోడ్‌లోని బ్రహ్మం గారి మఠం ఆవరణలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీసీసీ సభ్యుడు మున్నూరు కిషన్

చేగుంటలోని మక్కరాజిపేట బ్రిడ్జి వద్ద ఆర్‌అండ్‌బీ అధికారులతో కలిసి పరిశీలిస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే



చేగుంట: వడియారంలో బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

మహనీయుల అడుగు జాడల్లో నడుచుకోవాలి

వాల్మీకి, కొమురం భీం చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

మెదక్ మున్సిపాలిటీ: వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

- ఘనంగా వాల్మీకి జయంతి
- కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్, అక్టోబర్ 17 (నమస్తే తెలంగాణ): మహనీయుల జీవితాలను యువత ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి, కొమురం భీం వర్ధంతిని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మహా కవి వాల్మీకి హిందూ ధర్మానికి అతి ముఖ్యమైన గ్రంథం రామాయణాన్ని రచించారన్నారు. ఆదర్శ కావ్యం రామాయణమని, దాన్ని రాసిన వాల్మీకి జీవిత చరిత్రను తెలుసుకుని స్ఫూర్తి పొందాలన్నారు. కొమురం భీం ఆదివాసీ ఆత్మగౌరవానికి ప్రతీక అన్నారు. జల్, జంగల్, జమీన్ కోసం సాయుధ పోరాటాలు చేశారని, తమ భూమిలో తమదే అధికారం అనే నినాదంతో ఉద్యమించి వీరమరణం పొందారన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఎల్లయ్య, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి నాగరాజుగౌడ్, గిరిజన సంక్షేమ అధికారి, సంబంధిత నాయకులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా హవేళీఘనపూర్ మండలం తహసీల్దార్ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్‌రాజ్ ఓటు హక్కు నమోదు చేసుకున్నారు. ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి అర్హత కలిగిన పట్టభద్రులు ఓటరుగా తమ పేర్లను ceotelangana.nic.in అనే వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు.

ఎస్పీ కార్యాలయలో వాల్మీకి నివాళి

మెదక్ అర్బన్, అక్టోబర్17: మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి వాల్మీకి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, సీఐ, ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన పీఆర్టీయూ కార్యవర్గం

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 17: పీఆర్టీయూ నూతన అధ్యక్ష, కార్యదర్శులు సుంకరి కృష్ణ, సామ్యానాయక్ ఆధ్యర్యంలో కలెక్టర్ రాహుల్‌రాజ్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి, సన్మానించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో పీఆర్టీయూ నాయకులు మల్లారెడ్డి, నవీన్, శ్రీనివాస్‌రెడ్డి, దుర్గయ్య, సత్యనారాయణరెడ్డి, హరిబాబు, జనార్దన్, నరేందర్‌రెడ్డి ఉన్నారు.

ముగిసిన కళా ఉత్సవ్ పోటీలు

విద్యార్థులతో ఎంఈవో నీలకంఠం, న్యాయ నిర్ణేతలు నర్సింగ్‌రావు, అంజాగౌడ్

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 17: జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీలు గురువారం ముగిశాయి. పాటల పోటీ, థియేటర్, కథా కథనం పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన వారికి ప్రశంసా పత్రాలు అందించారు. మొదటి స్థానం పొందిన వారు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారు. వాయిద్యాల పోటీలో అఖిల్ (మెదక్) ప్రథమ స్థానం, రాజు (వెల్దుర్తి) ద్వితీయ స్థానం, సతీశ్‌కుమార్ (మానేపల్లి) తృతీయ స్థానం, కథా కథనం పోటీల్లో అర్చిత (చందంపేట)ప్రథమ స్థానం, నేతాజీ (రామాయంపేట) ద్వితీయ స్థానం, సాయి చరణ్ (హవేళీఘనపూర్) తృతీయ స్థానం సాధించారు. నృత్య పోటీలో ప్రథమ స్థానం ఐశ్వర్య గ్రూప్ (మెదక్), హాసిని (నర్సాపూర్) ద్వితీయ స్థానం, మేఘన (మెదక్) తృతీయ స్థానం, డ్రామా పోటీల్లో ప్రథమ స్థానం సింధు గ్రూప్ (మెదక్), గాయత్రి గ్రూప్ (శంకరంపేట) ద్వితీయ స్థానం, పల్లవి గ్రూప్ (వెల్దుర్తి) తృతీయ స్థానం, పాటల పోటీలో జీవన్ (నర్సాపూర్) ప్రథమ స్థానం, శరవయ్య (బూరుగుపల్లి) ద్వితీయ స్థానం, జ్యోతి(చేగుంట) తృతీయ స్థానం, చిత్రలేఖనం పోటీలో రుచిత (శంకరంపేట) ప్రథమ స్థానం, స్పందన (జడ్పీహెచ్ఎస్ శంకరంపేట) ద్వితీయ స్థానం, అంజికుమార్ (జడ్పీహెచ్ఎస్ రంగంపేట) తృతీయ స్థానం సాధించారు. గెలుపొందిన విద్యార్థులకు ఎంఈవో నీలకంఠం, జిల్లా పరీక్షల విభాగం అధికారి రామేశ్వర ప్రసాద్, ఏఎస్‌వో నవీన్ కుమార్ ప్రశంసా పత్రాలు అందించారు. కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలు నర్సింగరావ్, అంజాగౌడ్, మాధవ రెడ్డి, ప్రవీణ్, రమణ కుమార్, వంశీ, శశిధర్ గౌడ్, గోపాల్, సిద్ధిరాములు, లక్ష్మీ ప్రసన్న, శ్రీకాంత్ ఉంద్రాల రాజేశం పాల్గొన్నారు.

మంత్రాల నెపంతో దాడులు చేస్తే కేసులు

కాట్రియాల గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం

రామాయంపేట, అక్టోబర్ 17: గ్రామంలో మంత్రాలతో కొంత మంది వ్యక్తులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే వారిపై కేసులు చేయక తప్పదని రామాయంపేట సీఐ వెంకటరాజగౌడ్ అన్నారు. రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామస్తులతో అవగాహన, కళాకారులతో ఆటపాటలు నిర్వహించారు. గురువారం రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మూఢనమ్మకాలపై ఎస్సీ ఉదయ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు అవగాహన కల్పించారు. ఆధునిక సమాజంలో విజ్ఞానంతోనే మూఢనమ్మకాలను పారదోలవచ్చని సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేశ్ అన్నారు. కొంత మంది మంత్రాల నెపంతో అమాయకులను ఆసరాగా చేసుకుని పబ్బం గడుపుకొంటున్నారని, ఇలాంటివి నమ్మకూడదని రామాయంపేట ఎస్సై బాలరాజు, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ హిమజ్యోతి తెలిపారు. మాంత్రికులు, భూతవైద్యులు చేసే మోసాలను కండ్లకు కట్టినట్లు తన మ్యాజిక్ ద్వారా నరేశ్ చూపించారు. వైస్ ప్రిన్సిపాల్ ప్రత్యూష పాల్గొన్నారు.

హనుమాన్ పురాతన విగ్రహం లభ్యం

పాడుబడ్డ బావిలో హనుమాన్ రాతి విగ్రహం

రామాయంపేట, అక్టోబర్ 17: రాయిలాపూర్ గ్రామంలోని రైతు పొలంలో ఉన్న పాడుబడ్డ బావిలో హనుమాన్ విగ్రహాన్ని పడేసిన ఘటన గురువారం జరిగింది. వివరాల్లోకి వెళితే గ్రామ శివారులోని పురాతన హనుమాన్ విగ్రహం కొన్ని దశాబ్దాలుగా ఓ పొలంలో ఉంది. యజమాని కొన్ని రోజుల క్రితం భూమి చదును చేస్తూ పొలంలోని రాతి విగ్రహాన్ని పక్కనే పాడుబడ్డ బావిలో పడవేశాడు. ఇది చూసిన గ్రామస్తులు రామాయంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై.బాలరాజు తన సిబ్బందితో గ్రామానికి వెళ్లి విచారించారు. విగ్రహం తీసిన రైతును పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి కౌన్సెలింగ్ ఇచ్చారు. దీంతో సదరు రైతు తన పొలంలో హనుమాన్ గుడి నిర్మిస్తానని తెలిపాడు. దీంతో సమస్య సద్దుమణిగింది.

ధరణి ఫిర్యాదులు సకాలంలో పరిష్కరించాలి

అల్లాదుర్గం, అక్టోబర్ 17: ధరణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని మెదక్ ఆర్డీవో రమాదేవి ఆదేశించారు. గురువారం అల్లాదుర్గం తహసీల్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సకాలంలో భూ సేకరణ మధ్యవర్తిత్వ కేసుల జాబితాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్సీ ఓటు హక్కు కోసం అర్హులైన గ్రాడ్యుయేట్లు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో తహసీల్దార్ మల్లయ్య, డిప్యూటీ తహసీల్దార్ ఇమ్రాన్, ఆర్ఐలు సందీప్ ఉన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

మెదక్ మున్సిపాలిటీ అక్టోబర్ 17: తూనికలు, కొలతలు, వాటికి సంబంధించిన చట్టాలపై వినియోగదారులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా తూనికలు, కొలతల శాఖాధికారి సుధాకర్ అన్నారు. గురువారం మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'తూనికలు, కొలతలు, చట్టం' అనే అంశంపై ఒక రోజు కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూనికలు, కొలతల విషయంలో జరుగుతున్న మోసాలపై వినియోగదారుడు అవగాహన కలిగి ఉండాలన్నారు. కొలతల విషయంలో జరిగే మోసాలను గుర్తించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హుస్సేన్, కో ఆర్డినేటర్ శరత్‌రెడ్డి, అధ్యాపకులు సుధారాణి, తిరుమల్‌రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా తూనికలు, కొలతల అధికారి సుధాకర్

శాసనమండలి ప్రతిపక్ష నేతకు శుభాకాంక్షలు

చిన్నశంకరంపేట, అక్టోబర్17: తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేతగా ఎన్నికైన ఎమ్మెల్సీ మధుసూదనాచారిని గురువారం హైదరాబాద్‌లోని తన నివాసంలో చిన్నశంకరంపేట బీఆర్ఎస్ నాయకులు కలిసి పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. మధుసూదనాచారిని కలసిన వారిలో చిన్నశంకరంపేట బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు రాజు, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ తదితరులున్నారు.

ఏడుపాయల్లో పల్లకీ సేవ

పాపన్నపేట, అక్టోబర్17: ఏడుపాయల్లో పౌర్ణమిని పురస్కరించుకుని గురువారం పల్లకీ సేవ నిర్వహించారు. అమ్మవారికి ముందుగా పూజలు చేసి, అనంతరం ఉత్సవ విగ్రహాన్ని పల్లకీలో ఊరేగించారు. అమ్మవారి ఆలయం నుంచి రాజగోపురం మీదుగా ఊరేగిస్తూ ఆలయానికి చేర్చారు.

హైకోర్టు జడ్జి పర్యటనకు ఏర్పాట్లు చేయాలి

ఈ నెల 19న ఏడుపాయలకు రానున్న హైకోర్టు జడ్జి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మెదక్ ఆర్డీవో రమాదేవి సూచించారు. ఏడుపాయల సందర్శించి, అధికారులతో మాట్లాడారు. హైకోర్టు జడ్జి జస్టిస్ విజయ్‌సేన ఏడుపాయల దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారన్నారు. ఆమె వెంట డీఎస్పీ ప్రసన్నకుమార్, ఎస్సైశ్రీనివాస్‌గౌడ్,ఆలయసిబ్బంది ఉన్నారు.

విజయరామరాజు సేవలు చిరస్మరణీయం



విజయరామరాజు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట, అక్టోబర్ 17: దివగంత మాజీ జడ్పీటీసీ భూత్కూరి విజయరామరాజు సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని నారాయణ ఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం మండంలోని మల్కాపురంలోని ఆయన నివాసంలో శ్రద్ధాంజలి ఘటించి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజకీయాలకతీతంగా పేదలకు లబ్ధి చేకూర్చారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల నాయకులు సురేశ్‌గౌడ్, దత్తు, రమేశ్, అమర్, శంకర్‌గౌడ్, విజయ్, వెంకట్‌రెడ్డి, మాణిక్‌రెడ్డి, విఠల్‌గౌడ్ తదితరులున్నారు.

అల్లాదుర్గం కోర్టు భవనం పరిశీలన

కోర్టు పనులను పరిశీలిస్తున్న జిల్లా న్యాయాధికారి

అల్లాదుర్గం, అక్టోబర్ 17: అల్లాదుర్గం సివిల్ కోర్టు ఈనెల 19న ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు. గురువారం జిల్లా న్యాయాధికారి లక్ష్మీశారద, సబ్ జడ్జి జితేందర్, జూనియర్ సివిల్ కోర్టు న్యాయాధికారి రీటా లాల్ చంద్ర కోర్టును సందర్శించారు. శనివారం ఈ కోర్టును హైకోర్టు న్యాయాధికారులు ప్రారంభించనున్నారు. పనుల్లో కొన్ని లోపాలు ఉండడంతో వాటిని సవరించాలని అధికారులకు ఆదేశించారు. ఈమె వెంట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సుభాష్‌చంద్రాగౌడ్, న్యాయవాది కొక్కండ శ్రీనివాస్, అశ్విని, మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, అల్లాదుర్గం సీఐ రేణుక, తహసీల్దార్ మల్లయ్య, ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి, కోర్టు సిబ్బంది ఉన్నారు.

బగలాముఖీ శక్తిపీఠంలో మహామంత్రహవనం

పూర్ణాహుతిలో పాల్గొన్న రాష్ట్ర ఆర్థికశాఖ జాయింట్ సెక్రెటరీ సుజాత, భక్తులు

శివ్వంపేట, అక్టోబర్ 17: శివ్వంపేట బగలాముఖీ శక్తిపీఠంలో పౌర్ణమిని పురస్కరించుకొని అమ్మవారి ఉపాసకుడు బ్రహ్మశ్రీ శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో గురువారం మహామంత్రహవనం నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, మహామంత్ర హవనం, పూర్ణాహుతి, పసుపుతో హరిద్రార్చన, మంత్ర పుష్పం వంటి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. బగలాముఖీ శక్తిపీఠంలో భక్తులకు శ్రీగురుపీఠం ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగొని శివకుమార్‌గౌడ్ –రమాదేవి దంపతులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో పబ్బ రమేశ్ గుప్తా స్వరూప దంపతులు, స్టేట్ ఫైనాన్స్ డిపార్ట్మెంట్ జాయింట్ సెక్రటరీ సుజాత, ట్రస్ట్ సభ్యులు సూర్యకుమార్ గౌడ్, మాజీ ఎంపీటీసీ జంగం విజయ వెంకటేశ్, వంజరి కొండల్, కోవూరి వెంకటేశ్, బాసంపల్లి పోచగౌడ్, బొడ్డు భిక్షపతి, వీరాస్వామి గౌడ్, మొగుడంపల్లి భాస్కర్ గుప్తా తదితరులు ఉన్నారు.

భవానీ ఆలయంలో చండీ హోమం

పెద్దశంకరంపేట, అక్టోబర్17: స్థానిక భవానీ మాత ఆలయంలో గురువారం చండీ హోమం, ప్రత్యేక పూజలు చేశారు. దసరా తర్వాత వచ్చే పౌర్ణమి రోజు ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడం ఆనవాయితీగా వస్తున్నదని ధర్మకర్త సంతోష్‌కుమార్ తెల